# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**

## "వేదవ్యాస పథకం"



బ్రాహ్మణ బాలురలో వేద విద్యాభ్యాసం పట్ల ఆసక్తి కలిగించడానికి, వేద విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించ డానికి ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ, "వేదవ్యాస" పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఈ పథకం కింద ఎంపికైన వేద విద్యార్థులకు, నిర్ణీత ప్రక్రియ ద్వారా నెల నెలా ఆర్థిక సహాయాన్ని కార్పోరేషన్ అందిస్తుంది. 2019-20 సంవత్సరానికి ఈ పథకం క్రింద దరఖాస్తులు అర్హులైన వేద విద్యార్థుల నుండి ఆహ్వానిస్తోంది.

ఫుల్ టైం కోర్సు గా యజుర్వేదం, ఋగ్వేదం, సామవేదం, అధర్వణ వేదాలలో ఏదో ఒక దానిని కాని, లేక స్మార్తం కాని అభ్యసిస్తున్న బ్రాహ్మణ బాలురకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత:**

- విద్యార్థి తలిదండ్రులు ఆంధ్ర ప్రదేశ్ లో నివసిస్తూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వారయి వుండాలి.
- ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ జాబితాలో స్థానం పొందిన, మరియు ఆంధ్ర ప్రదేశ్ దేవదాయ ధర్మదాయ శాఖ లేక తిరుమల తిరుపతి దేవస్థానం వారి వద్ద నమోదు కాబడిన వేదవిద్యాలయాలలో ఫుల్ టైం కోర్సు గా వేద విద్య (యజుర్వేదం, ఋగ్వేదం, సామవేదం, అధర్వణ వేదాలలో ఏదో ఒక దానిని కాని, స్మార్తం కాని) అభ్యసిస్తున్న బ్రాహ్మణ బాలురకు ఈ పథకం వర్తిస్తుంది.
- పదం, క్రమం, జట, ఘనం కోర్సులలో ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకునే వేద విద్యార్థులు వేదాభ్యాసంలో వీటికి ముందు కోర్సును పూర్తి చేసి వుండాలి.

**కోర్సుల వారీగా అందించే ఆర్థిక సహాయం:**

| క్ర.సం. | విద్యార్థి వయసు (సుమారుగా) | కోర్సు | వ్యవధి | వార్షిక ఆర్ధిక సహాయం |
|---|---|---|---|---|
| 1 | 8 – 19 సంవత్సరాల మధ్య | స్మార్తం | 6 సంవత్సరాలు | రూ. 12,000/- |
| 2 | 8 – 14 సంవత్సరాల మధ్య | మూలం | 6 సంవత్సరాలు | రూ. 12,000/- |
| 3 | 13– 16 సంవత్సరాల మధ్య | పదం | 3 సంవత్సరాలు | రూ. 24,000/- |
| 4 | 15– 17 సంవత్సరాల మధ్య | క్రమం | 1 సంవత్సరం | రూ. 30,000/- |
| 5 | 16- 18 సంవత్సరాల మధ్య | జట | 1 సంవత్సరం | రూ. 36,000/- |
| 6 | 17– 19 సంవత్సరాల మధ్య | ఘనం | 1 సంవత్సరం | రూ. 36,000/- |

**దరఖాస్తు చేసే విధానం:**

- అర్హులైన వేద విద్యార్థులు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలో బ్రాహ్మణ సంక్షేమ సంస్థ పోర్టల్ www.andhrabrahmin.ap.gov.in ద్వారా ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి.
- దరఖాస్తులో నింపిన వివరాలు మీసేవ మరియు ప్రజా సాధికార సర్వేలో ఇచ్చిన వివరాలతో సరిపోల్చ బడును.
- దరఖాస్తుదారులు ఆన్ లైనులో దరఖాస్తు నింపే ముందు ఈ క్రింద చూపిన పత్రాలు తమ దగ్గర సిద్ధంగా వుంచుకోవాలి.
    - విద్యార్థి మరియు తండ్రి/సంరక్షకుని యొక్క ఆంధ్ర ప్రదేశ్ చిరునామా వున్న ఆధార్ కార్డులు.
    - మీసేవ చే కులము, నివాసము మరియు పుట్టిన తేదీ నిర్ధారిస్తూ జారీ చేయబడిన సమగ్ర (Integrated ) ధ్రువ పత్రము నెంబరు.
    - ఏ వేద విద్యాలయంలో కోర్సు అభ్యసిస్తున్నారో అక్కడి నుండి ఇచ్చిన స్టడీ సర్టిఫికేటు.
    - మూలం, పదం, క్రమం, జట, కోర్సులు పూర్తి చేసినట్లుగా సంబంధిత అధికారి నుండి సర్టిఫికేటు.
    - బ్యాంకు పాసు పుస్తకం.

- దరఖాస్తుదారులు స్కాన్ చేసిన ఈ క్రింది డాక్యుమెంట్ల ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 1 mb సైజు pdf) అప్ లోడ్ చేయాలి :
  - నిర్ణీత నమూనాలో వేద విద్యాలయం ఇచ్చిన స్టడీ సర్టిఫికేటు.
  - మూలం, పదం, క్రమం, జట, కోర్సులు పూర్తి చేసినట్లుగా సంబంధిత అధికారి నుండి సర్టిఫికేటు.
  - బ్రాంచి మేనేజరు సీలుతో సంతకం చేసిన ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి).

**ఎంపిక విధానం:**

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క, రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ (SLSC) చేస్తుంది.

**ఆర్థిక సహాయం బట్వాడా చేసే విధానం:**

- నగదు మొత్తం ఎంపిక చేయబడిన దరఖాస్తుదారుల పొదుపు ఖాతాలకు ఆన్ లైను ద్వారా బదిలీ చేయబడుతుంది:
- దరఖాస్తుదారులు తమ దరఖాస్తులో పొందుపరచిన ఏదేని సమాచారం తప్పని నిర్ధారించబడినచో మంజూరు చేసిన ప్రయోజనాన్ని ఉపసంహరించడం/రద్దు చేస్తూ బట్వాడా చేసిన సొమ్మును తిరిగి వసూలు చేసే అధికారం ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు గలదు.

* * *